# అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు





- ఆగస్టు 26న కోటి మొక్కలు నాటే కార్యక్రమం
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 18 జనవాహిని న్యూస్) :- అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం,గృహలక్ష్మి,ఇంటి పట్టాల పంపిణీ,జీఓ59,నోటరి భూముల క్రమబద్ధీకరణ,బీసి,మైనారిటీలకు లక్ష ఆర్థిక సహాయం,గొర్రెల పంపిణీ,కారుణ్య నియామకాలు వంటి పలు అంశాల పై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ,స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 26న కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, మన జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.తెలంగాణకు హరితహారం లక్ష్యాలను కూడా పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో గొర్రెల యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,గొర్రెల కొనుగోలు,లబ్ధిదారులకు పంపిణీ,గొర్రెలకు బీమా సౌకర్యం కల్పన,తదితర అంశాలు పకడ్బందీగా జరగాలని కలెక్టర్ తెలిపారు.బీసి కులవృత్తుల ఆర్థిక సహాయం సంబంధించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.మైనారిటీలకు ఆర్థిక సహాయం సంబంధించి మన జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం లబ్ధిదారుల ఎంపిక చేసి సహాయం అందించాలని కలెక్టర్ సూచించారు.జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ ప్రక్రియ సంబంధించి జిల్లా కమిటి స్క్రూటినీ పూర్తి చేసి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ పత్రాలు పంపిణీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.జిల్లాలో ప్రభుత్వ కారుణ్య నియామకాల భర్తీ ప్రక్రియ పూర్తి చేసి,నియామక పత్రాలు రెండు రోజుల్లో అందించాలని అన్నారు.గృహలక్ష్మి పథకం క్రింద వచ్చిన దరఖాస్తుల క్షేత్రస్థాయి ధృవీకరణ నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులను ఎంపిక చేసి లబ్దిదారుల జాబితా తయారు చేసి ఆమోదం తీసుకొని మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు.సోషల్ వెల్ఫేర్ పరిధిలో ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిఆర్డిఓ కృష్ణన్,డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్,వ్యవసాయ శాఖ అధికారి గోపాల్,బీసీ సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సుధారాణి,జిల్లా పశు సంవర్ధక శాఖ,జిల్లా పంచాయతీరాజ్ శాఖ సహాయ అధికారులు తదితరులుపాల్గొన్నారు.



# 5వ రోజు సామూహిక నిరాహార దీక్ష సమీశ్ర గూడెం లో చేపట్టిన కుందుల వీర వెంకట సత్యనారాయణ



నిడదవోలు తూర్పుగోదావరి జిల్లా జనవాహిని ప్రతినిధి :- జాతీయ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా నియోజకవర్గంలో సామూహిక నిరాహార దీక్షలు చెయ్యాలని తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు నిడదవోలు మండలం సమిశ్రగూడెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు మద్దుకూరి శ్రీనివాస్ ఇంటి దగ్గర నిడదవోలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ మరియు 3000 మంది టీడీపీ,జనసేన నాయకులు,కార్యకర్తలు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమిశ్ర గూడెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు మద్దుకూరి శ్రీనివాస్ ,వాకలపూడి వెంకట రత్నం, గజ్జరపు శ్రీనివాస్,నిడదవోలు పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పేరూరి సాయిబాబా, నిడదవోలు పట్టణ మాజీ తెలుగు యువత అధ్యక్షులు ఎస్.కె .లాల్ బహదూర్ బాబు, నిడదవోలు నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంబటి వెంకట రమణ, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తులా చిన బాబు, జనసేన నాయకులు ఆకుల నాగేశ్వరరావు ఏఎన్ఆర్ , కాకర్ల నాని,మాజీ కౌన్సిలర్ కైకరపు సత్యనారాయణ , తిమ్మరాజు పాలెం గ్రామ టీడీపీ నాయకులు బూరుగుపల్లి సత్యనారాయణ,గుడ్ల బుజ్జి, సునీల్ ఇంకా నియోజక వర్గం లో పలు గ్రామాల టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొని సంఘీభావంతెలిపారు.

# జక్కని సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం.



- ప్రజా సేవయే పరమావధిగా ముందుకు సాగుతం.
- ట్రస్ట్ చైర్మన్ జక్కని సంజయ్ కుమార్.

(శంకరపట్నం జనవహిణి ప్రతినిధి) :- ప్రజా సేవయే పరమావధిగా ముందుకు సాగుతామని, ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తప్పక పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తామని, ప్రజలను కంటికి రెప్పల కాపాడుకునే బాధ్యత మదేనని జక్కని సేవ ట్రస్ట్ చైర్మన్ జక్కని సంజయ్ కుమార్ అన్నారు.ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకరపట్నం మండలం, కన్నాపూర్ గ్రామంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా గ్రామస్థులకు కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డా. ఛాట్ల శ్రీధర్ గారు ఉచితంగా పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు జీడి వెంకటేష్, కాశి భార్గవ్, బియస్పి జిల్లా మహిళా కన్వీనర్ మిడిదొడ్డి స్వప్న, బియస్పి మండల అధ్యక్షులు దేవునూరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎదురుగట్ల సంపత్, దాసరపు మహేందర్, శనిగరపు కరుణ,యాట అంజి, అరుణ్, రోహిత్ హస్పత్రి ప్రతినిధులు గూడూరి సంపత్ తదితరులుపాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసనగా నిడదవోలు తెలుగుదేశం పార్టీ బంద్



తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు జనవాహిణి :- 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టు, పార్టీ శ్రేణులపై జరిగిన దమనకాండ, జగన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 11.09.2023 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా బంద్ చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. ప్రజాస్వామ్య రక్షణ కోసం జరిగే ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజక వర్గ ప్రజలు, ప్రజా సంఘాలు, వర్తక సంఘాలు,ప్రజాస్వామ్యవాదులందరూ స్వచ్ఛందంగా పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. నిడదవోలు నియోజకవర్గం లో తెలుగు దేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు మరియు అభిమానులు శాంతియుతంగా బంద్ జరిపించాలని కోరుచున్నాను.

# బీఆర్ఏస్ పార్టీ నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన గవ్వ వంశీధర్ రెడ్డి.



హుస్నాబాద్ జనవహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కొత్త వినీత భర్త భారత రాష్ట్ర సమితి నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రమాదవశాత్తు కాలు జారి బలమైన గాయంతో హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని కరీంనగర్ జిల్లా కేంద్రంలో వారి నివాసంలో అల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులుగవ్వ వంశీధర్ రెడ్డి పరామర్శించారు.అనంతరం వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ రెడ్డి ఆరోగ్యం త్వరగా కోలుకుని తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలనిఆకాంక్షించారు.

# యువగర్జనకు తరలి వెళ్లిన మక్త యువ నాయకులు కార్యకర్తలు





(శంకరపట్నం జనవహిణి ప్రతినిధి) :- శంకరపట్నం మండలం మక్త గ్రామనికి చెందినా యువ నాయకులు కార్యకర్తలు,మండల కేంద్రములోని జరగిన యువ గర్జన కార్యక్రమంకి బారి సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మరియు మక్త గ్రామ సర్పంచ్ నెలవేణి సుష్మమహేష్. ఎదురుగట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మానకొండరూ నియోజకవర్గంకి ముచ్చటగా మూడోసారి మన ప్రియతమ నాయకులు,రసమయి బాలకిషన్ గెలుపొందాలని మరియు మంత్రి పదవి రావాలని ఆకాంక్షించు కోరుకుంటున్నారు.ఈ సందర్భంగా మాక్త గ్రామ సర్పంచ్, మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఉద్యమ నేత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ మరొకసారి విజయం సాధించి అధికారంలోకి రావాలని,అలాగే మానకొండూరు నియోజకవర్గం పలు రంగాల్లో మరియు గ్రామాలను అభివృద్ధి దిశగా సాగాలంటే మన ప్రియతమ నాయకుడు రాష్ట్ర సంస్కృత సారది చైర్మన్ రసమయి బాలకిషన్ గెలుపుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మక్త యువ నాయకులు,పంచ కోటి రమణాచారి,కల్వల సురేష్,దొంతుల వెంకటేష్,మాతాజీ నవీన్,నెలవేణి పరుశరాములు,ఎలకపల్లి రాజకుమార్,పంచకోటి విక్రమ్ దొంతుల అజయ్ గాజుల రాజు పుల్లూరి వెంకటేష్,రాజయ్య తదితరులుపాల్గొన్నారు.

